నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com
1

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఉట్నూర్

ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ నాయకులు షేక్ హైమద్ సతీమణి హఠాత్తుగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్, పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు బుధవారం ఆయనను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని తెలిపారు. వారి వెంట ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, మండల అధ్యక్షులు కందుకూరి రమేష్, భరత్ చౌహాన్, శ్రీరామ్ జాదవ్, బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, సలీమోద్దీన్, మర్సకోల తిరుపతి, సీతారాం, పెందూర్ పుష్పరాణి, సూఫీయాన్ ఉన్నారు.



సీసీ రోడ్డు నిర్మించారు..మట్టి తొలగించడం మరిచారు

నవతెలంగాణ-కెరమెరి

మండల కేంద్రంలోని ఓ ప్రధాన వీధిలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి 2 నెలలు పూర్తి కావోస్తోంది. రోడ్డుకు క్యూరింగ్ చేసేటప్పుడు నీళ్లు జారి పోకుండా సదరు గుత్తేదారు మొరం మట్టి పోయించారు. వారం రోజుల పాటు సీసీ రోడ్డుకు నీళు పట్టించి మొరం మట్టి తొలగించాల్సి ఉన్నా నేటికీ తొలగించకపోవడంతో రోడ్డుపై మట్టి పేరుకుపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సీసీ రోడ్డుపై వేసిన మొరం మట్టిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



జోష్ ఏదీ..?

- చడీచప్పుడు లేకుండా సాగుతున్న ప్రచారం
- పత్తాలేని ప్రచార రథాలు..మైక్‌సౌండ్‌లు
- ఊరూరా వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు
- అసెంబ్లీ మాదిరిగా జనాల్లోనూ కనిపించని ఉత్సాహం
- మరో వారం రోజుల్లో వెలువడనున్న నోటిఫికేషన్

లోక్‌సభ ఎన్నికల సమరానికి సమయం ఆసన్నమవుతున్నా.. ఇంకా పూర్తిస్థాయిలో ప్రచారపర్వం వేడెక్కడం లేదు. అసెంబ్లీ ఎన్నికల మాదిరి జోష్ కనిపించడం లేదు. ప్రచార రథాల ప్రయాణం లేకుండా..మైక్‌సౌండ్‌ల చప్పుడు లేకుండా ప్రశాంతంగా సాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిన ఉత్సాహం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో పాటు సామాన్య జనాల్లోనూ అంతగా కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాన పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించినా అంతగా ప్రచారం ఊపందుకోవడం లేదు. అభ్యర్థులు మాత్రం ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నా.. పూర్తిస్థాయిలో ప్రచార పర్వంలోకి దిగడం లేదనే వాదన వినిపిస్తోంది. కేవలం మండల కేంద్రాల్లోని ముఖ్య నాయకులు, గ్రామాల్లోని కుల సంఘాలు, ప్రజలతో మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. జిల్లా, పట్టణ కేంద్రాల్లో అభ్యర్థుల ప్రచారం అంతగా కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీలు అనుసరించిన ప్రచార వ్యూహాలను లోక్‌సభ ఎన్నికలకు వచ్చే సరికి అంతగా పట్టించుకోవడం లేదనే ప్రచారం జరుగుతోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

లోక్‌సభ ఎన్నికల సమరంలో దూకేందుకు రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఇప్పటికే ఎన్నికలు జరిగే సమయాన్ని ఎన్నికల సంఘం ప్రకటించగా.. ఈ నెల 18న నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ తరుణంలో లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటాలని ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందులో భాగంగా ఇప్పటికే అభ్యర్థులను సైతం ప్రకటించాయి. కాంగ్రెస్ తరపున ఆత్రం సుగుణ, బీఆర్ఎస్ తరపున ఆత్రం సక్కు, బీజేపీ నుంచి గోడం నగేష్‌లను బరిలో దింపుతున్నట్లు ఆయా పార్టీలు ప్రకటించాయి. అభ్యర్థులను వెల్లడించిన దాదాపు పక్షం రోజులు కావస్తున్నా.. పూర్తిస్థాయి ప్రచారంలో మాత్రం దిగడం లేదు. ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా ఆయా పార్టీల అభ్యర్థులు ఇప్పటి వరకు ఒకటి, రెండు నియోజకవర్గాల్లో కూడా ప్రచారం పూర్తిచేయలేదు. కాంగ్రెస్ రెండు రోజుల పాటు బూత్ స్థాయి కమిటీలు నిర్వహించి శ్రేణులను సమాయత్తం చేయగా.. బీజేపీ సైతం తరుచూ సమావేశాలు నిర్వహిస్తూ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతోంది. బీఆర్ఎస్ సైతం అడపాదడప సమావేశాలకే పరిమితమవుతోంది.

క్షేత్రస్థాయిలో కనిపించని జోష్..!

అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఎన్నికల తేదీలు ప్రకటించకముందే ప్రచారాన్ని ప్రారంభించాయి. పార్టీలతో పాటు నాయకులు, శ్రేణులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నాయి. ప్రచార రథాలు ఉదయమే పల్లెలకు వెళ్లి పలకరించేవి. మైక్‌ల చప్పుళ్లతో పట్టణ, మండల కేంద్రాలు హోరెత్తిపోయాయి. ఆయా పార్టీలకు సంబంధించి జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకుల రాకతో ఉమ్మడి జిల్లాలో సందడి వాతావరణం కనిపించింది. కానీ తాజాగా లోక్‌సభ ఎన్నికలు వచ్చే సరికి మునుపటి సందడి కనిపించడం లేదు. ప్రచార రథాలు, మైక్‌ల హోరు కనిపించడం లేదు. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల్లోనూ అంతగా జోష్ కనిపించడం లేదు. జనాల్లోనూ లోక్‌సభ ఎన్నికలపై అంతగా ఆసక్తి కనిపించడం లేదు. కేవలం ఆయా పార్టీల గెలుపోటములు, అభ్యర్థుల విజయావకాశాలపై చర్చలు మాత్రం సాగుతున్నాయి. మరోపక్క లోక్‌సభ సీటును గెలుచుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నా.. వారి మెనిఫెస్టో, హామీలను జనాల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లడం లేదనే అభిప్రాయం ఉంది. మరోపక్క ఆయా పార్టీలు ప్రకటించిన అభ్యర్థుల్లో మార్పు ఏమైనా ఉంటుందా అనే చర్చ సైతం జరుగుతోంది. మరో వారం రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుండగా ఆ తర్వాత పోలింగ్‌కు మరో 20రోజుల సమయం మాత్రమే ఉంటుంది. ఈ వ్యవధిలో ఏడు నియోజకవర్గాల్లోని ఊరూరా ప్రచారం నిర్వహించడం సాధ్యమేనా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ



ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు

ఇంటింటి ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-బేల

మండలంలోని గణేష్‌పూర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, సామ రూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ముఖ్య నాయకులు సదల్‌పూర్ భైరందేవ్, మహాదేవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రచారానికి బయలుదేరారు. గణేష్‌పూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల గురించి గిరిజనులకు వివరించారు. ఆదివాసీ ముద్దు బిడ్డ ఆత్రం సుగుణక్కను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాందాస్ నాక్లే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లి ప్రతిఒక్కరికి తెలియపర్చి బీఆర్ఎస్, బీజేపీ పార్టీని ఓడగొట్టడమే తమ లక్ష్యమన్నారు. గత పాలనలో బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకపోగా ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ప్రగల్భాలు పలకడం పరిపాటిగా మారిందన్నారు. బీజేపీ ప్రభుత్వం మోసపూరితమైన మాటలు నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే మహిళలకు గుర్తింపు లభిస్తుందని, దీనికి ఉదాహరణ సుగుణక్క అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినక సుదాంరెడ్డి, రాజారెడ్డి, ఆడే శంకర్, సీతారాం, విపిన్ ఠాక్రె, పురుషోత్తం, దీపక్, గోడే అవినాష్, సవాపురే విలాస్, విపిన్ రాజు పాల్గొన్నారు.

ప్రకృతిలో పక్షుల పాత్ర ముఖ్యమైనది



నవతెలంగాణ-బోథ్

ప్రకృతితో స్నేహం పక్షులకు సహాయమనే పాత్ర మంచిదని పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో ప్రకృతితో స్నేహం పక్షులతో సహాయం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జీవన విధానం ప్రకృతితో ముడిపడి ఉందని, ప్రకృతిలో పక్షులతో లాభాలు ఉన్నాయని తెలిపారు. అవి అంతరించిపోవడానికి గల కారణాలు, వాటిని కాపాడుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మృత్తిక, జల వాయు శబ్ద కాలుష్యాల గురించి వివరిస్తూ నీటి వనరులను ఎలా కాపాడుకోవాలని వివరించారు. అలాగే వేసవిలో ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద పక్షులకు మూగజీవాల కోసం నీటి తొట్టెలు పక్షుల కోసం బర్డ్ ఫీడర్లు, పక్షి గూళ్ల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి బాగుంటేనే మానవ మనుగడ ఉంటుందని తెలియజేశారు. పిల్లలతో ప్రకృతిని సంరక్షిస్తామని, మొక్కలు నాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలోసేవ్ బర్డ్స్ అనే నినాదాలు చేస్తూ పక్షుల కొరకు నీటి తొట్టెలు, బర్డ్ ఫీడర్లు అమర్చారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బద్దం పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

ఉపాధి హామీలో భాగంగా పనికి వస్తున్న కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి ఎంపీడీఓ అల్బర్ట్ సూచించారు. మండలంలోని చెడ్వాయి గ్రామంలో ఉపాధిహామీ పనులను ఎంపీఓ గంగాసింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు తాగునీరు, మెడికల్ కిట్, నీడ కోసం షెడ్లను ఏర్పాటు చేయాలని మేట్లకు సూచించారు. ప్రతి ఒక్కరు ఉపాధిహామీ పని చేసేలా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధ, ఫీల్డ్ అసిస్టెంట్ మాధవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ఆసిఫాబాద్ : మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ ప్రచారంలో భాగంగా బూరుగుడ గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ వారిని కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు బాలకిషన్, ప్రకాష్, రమేష్, శంకర్, సదయ్య, బావాజీ శోభ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొమ్మెన బాలేశ్ గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

13న గెస్ట్ లెక్చరర్ల ఆత్మీయ సమ్మేళనం

ఉట్నూర్: ఈ నెల 13న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే గెస్ట్ లెక్చరర్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సయ్యద్ జావీద్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం గెస్ట్ లెక్చరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ కళాశాల లెక్చరర్లు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉట్నూర్ ప్రభుత్వ కళాశాల గెస్ట్ లెక్చరర్స్ దేవన్న, నారాయణ, రాజు, సుధాకర్, కార్తీక్, నసీర్, నవీన్, హంసరాజ్, స్వప్న, యోగలక్ష్మి, సోనిక పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, వేదికపై అదనపు కలెక్టర్లు, ఎస్పీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్స్‌లో పోలీస్, పరిపాలన శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్‌పి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, డిఆర్‌ఓ లోకేశ్వర్‌రావు, డిఆర్డిఓ సురేందర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం చాలా ముఖ్యమని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన విలువైన హక్కు ఓటు అని అన్నారు. ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల, 25 వరకు నామినేషన్లు దాఖలు, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంరహణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. జూన్ 6న ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంప్‌లతో పాటు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో మార్పు ఓటు హక్కు ద్వారా సాధ్యపడుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ హెల్ప్ లైన్, ఆన్‌లైన్‌లో ఎన్నికల సంఘం వెబ్‌సైట్ల ద్వారా ఓటరు జాబితాలో వివరాలు సరి చూసుకోవచ్చని తెలిపారు. 18 ఏండ్ల వయసు గల ప్రతి ఒక్కరూ ఈ నెల 15లోగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాల వయోవృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుని అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ రోజున ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఓటు వేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 100శాతం పోలింగ్ నమోదు కావడానికి పోలీసు సిబ్బంది కృషి చేస్తుందన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదుల కోసం సి-విజిల్ యాప్‌తో పాటు 1930 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం యువతతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి సదయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, సీఐ సతీష్, ఎన్నికల విభాగం అధికారులు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తెగలను రాజకీయ పార్టీలు గుర్తించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసీ తొమ్మిది తెగల్లో అట్టడుగున ఉన్న పర్దాన్, తోటి, కొలాం, నాయక్‌పోడ్, అంధ్, మన్నేవార్ తెగలను రాజకీయ పార్టీలు గుర్తించాలని కొలాం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భీంరావ్ కోరారు. బుధవారం పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఐక్యవేదిక సమావేశంలో ఐదు తెగల వారు పాల్గొని పలు విషయాలపై చర్చించారు. రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, విద్య అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా కొలాం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భీంరావ్ మాట్లాడుతూ ఆదివాసీ తెగల్లో రెండు మూడు తెగలనే రాజకీయ పార్టీలు పదవులు, నామినేటేడ్ పోస్టులు ఇస్తున్నాయన్నారు. అట్టడుగున ఉన్న మిగతా తెగల గురించి పట్టించుకోవడం లేదన్నారు. దీని కారణంగా ఆ తెగలు విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయ రంగాల్లో రాణించలేకపోతున్నాయని తెలిపారు. తమను కూడా గుర్తించి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు తెగల నుంచి ఓ నాయకుడిని తమ అభ్యర్థిగా బరిలో నిలబెడతామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా తెగల నాయకులు దుర్వ నగేష్, సట్ల అశోక్, పాండురంగ్, పెందూర్ సుధాకర్, భీమన్న, సిడాం రవి, అరక కమ్ము, పూసం ఆనంద్‌రావ్, నైతం రమేష్, గంగుబాయి, తులసీబాయి, శంకర్ పాల్గొన్నారు.

వడదెబ్బ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



ఆసిఫాబాద్ : వేసవికాలం దృష్ట్యా వడదెబ్బ నియంత్రణ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వడదెబ్బ నియంత్రణకు తీసుకోవల్సిన చర్యలపై ప్రజలకు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందని, ఈ క్రమంలో తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యులు, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తూ ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, జూన్ మాసాంతం వరకు జాగ్రత్తగా ఉండాలని, ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయంలో పనులు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రసవాల విషయంలో వైద్యులు, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలో వడదెబ్బ, ఎండల వల్ల అస్వస్థతకు గురైన రోగుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, సేవలలో ఏమైన ఇబ్బంది ఉంటే వైద్యాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా వైద్యాధికారి తుకారాం బట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాన హక్కుల కోసం ఉద్యమించిన బహుజన మహనీయులు

నవతెలంగాణ-నస్పూర్

దేశ ప్రజలందరి సమాన హక్కుల కోసం ఉద్యమించిన బహుజన మహనీయులు పూలే, అంబేద్కర్ చూపిన తోవలో శ్రమజీవులు పోరాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాజేశం పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో సీసీసీ నస్పూర్‌లో బుధవారం జరిగిన బహుజన మహనీయుల మాసోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా మాట్లాడారు. శ్రమజీవులను దోపిడీ చేయడానికి మనువాదులు కుల వ్యవస్థను పుట్టించారని తెలిపారు. కులాలు సహజంగా వచ్చినవి కావని, కృత్రిమంగా అంటించారని తెలిపారు. శ్రమజీవులందరూ ఐక్యమై కుల, వర్గ దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య పోరాటం చేయాలని కోరారు. పూలే అంబేద్కర్లు చూపిన మార్గంలో సామాజిక న్యాయం కోసం శ్రమజీవులు ఉద్యమించాలని పేర్కొన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ కులం, మతం పేరుతో కార్మికుల మధ్య వైషమ్యాలు పుట్టిస్తున్న మనువాద మతోన్మాదులని అడ్డుకోవాలన్నారు. కులం, మతం కూడు పెట్టదని బహుజన మహనీయులు చూపిన ఐక్యతతో కార్మికులు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం శ్రీరాంపూర్ బాధ్యులు అంకుస్, రంజిత్, నాగరాజు, శివ పాల్గొన్నారు.



మహనీయులకు నివాళి అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

మన గ్రోమోర్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-కడెం



మండల కేంద్రంలోని గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణాన్ని నూతన బిల్డింగ్‌లో బుధవారం స్థానిక రైతులతో కలిసి గ్రోమోర్ ఏరియా మేనేజర్ నందారి భాను ప్రకాష్ ప్రారంభించారు. పదేండ్లుగా ఈ ప్రాంత రైతులకు గ్రోమోర్ ద్వారా సేవలందిస్తున్నామని, రైతులకు మరింత చేరువయ్యేలా గ్రోమోర్ షాప్‌ను బస్టాండ్ ప్రాంతంలోకి మార్చినట్లు తెలిపారు. ఎరువులు, పురుగు మందులతో పాటు గ్రోమోర్ ద్వారా రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జీవన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సతీష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్ ఉన్నారు.

అడెల్లి ఆలయ పున:నిర్మాణ పనుల పరిశీలిన

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని ప్రసిద్ధి గాంచిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ నూతన ఆలయ పనులు బుధవారం దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు స్థపతి వల్లి నాయగము, సబ్ ఇంజనీరింగ్ మల్లికార్జున్ రెడ్డి, అసిస్టెంట్ స్థపతి గణేశన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అమ్మవారి నూతన విగ్రహాల తయారీకి ఆలయ కమిషనర్ ద్వారా అనుమతులు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట డిఈ ప్రభాకర్, ఏఈ వేణుగోపాల్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగు రవి కిషన్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ రమణారావు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిండు గర్భిణి మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

నవతెలంగాణ-సిరికొండ



ఏడు నెలల నిండు గర్భిణి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పొన్న ఎక్స్ రోడ్‌కు చెందిన పెందూర్ విమల బాయి (25) ఏడు నెలల గర్భిణి. ఆమె రక్త హీనత, విరోచనాలు కావడంతో ఇచ్చోడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించారు. తగ్గక పోవడంతో మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించాలని సూచించారు. దీంతో రిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఇచ్చోడలోని వైద్య సిబ్బంది తన భార్యకి సరిగా చికిత్స అందించలేదని భర్త పెందూర్ సాయి కిరణ్ అన్నారు. ప్రసవానికి ఇంక సమయం ఉందని చెప్పి, మూడు గంటల సమయం వృథా చేశారని, పరిస్థితి విషమించిన తర్వాత రిమ్స్‌కి తీసుకెళ్లండని చెప్పారని తెలిపారు. ఇచ్చోడ వైద్యున్ని సంప్రదించగా ఆమె రక్తహీనతతో బాధపడుతోందన్నారు. విరేచనాలు అవుతున్నాయని ఆస్పత్రికి తీసుకొచ్చారని, విరేచనాలు తగ్గిన తర్వాత మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించామని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే గర్భిణీ మరణించిందని, బాధిత గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తుడుం దెబ్బ నాయకుడు కొడప నగేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యులు గిరిజనుల వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుంటు సస్పెండ్ చేయాలని అన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని పెనుగంగా పరివాహక ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను సీఐ సాయినాథ్, ఎస్సై పురుషోత్తం తమ బృందంతో కలిసి పట్టుకున్నారు. బుధవారం మండలంలో ఏడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లకు ఎలాంటి అనుమతులు లేనందున వాటిపై చర్యకు తహసీల్దార్‌కు అప్పగించడం జరిగిందన్నారు. అదేవిధంగా కౌటా గ్రామ శివారులో గల ఇసుక డంపును మైన్స్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న ఇసుక ట్రాక్టర్లను పరిశీలించి వాటిపై మైన్స్ అధికారులు జరిమానా విధించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామానికి చెందిన రైతు కేంద్రె విఠల్ గేదె బుధవారం విద్యుద్ఘాతంతో మృతి చెందింది. బాధితుడు విఠల్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే బర్రెకు మేత కోసం పొలం వైపు తరలించాడు. మేత తింటున్న క్రమంలో రాము పొలంలో ఉన్న 11 కేవీ వైర్ తీగలు తగిలి విద్యుత్ఘాతంతో మృతి చెందినట్లు పేర్కొన్నారు. బర్రె విలువ రూ.80 వేలకు పైన ఉండడంతో బాధితుడు నిరాశకు గురయ్యాడు. విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం అందించాలని బాధితుడు, స్థానికులు కోరారు. సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు.

నేడు విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలో నూతన మహాత్మా జ్యోతి సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ గురువారం నిర్వహించనున్నట్లు మాలీ యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్ తెలిపారు. తాంసి, భీంపూర్, తలమడుగు, జైనథ్, బేల మండలాలకు చెందిన మాలీ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

నేడు జ్యోతిబాపూలే జయంతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రముఖ సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమ పితామహుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పులే 197వ జయంతి కార్యక్రమాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మాలీ, బహుజన కులాల వాళ్లంతా కలిసి జయంతి వేడుకలను జరుపుకోవాలని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 గంటలకి మాలీ మహా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూలే దంపతుల చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు. తలమడుగు, తాంసి మండల కేంద్రంలో పూలే దంపతుల విగ్రహ ఆవిష్కరణ ఉటుందన్నారు.

జలగల చెరువులో జోరుగా మొరం తవ్వకాలు


- మొరం తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు
- జాడలేని జేసీబీ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని అడెల్లి గ్రామ జలగల చెరువులో జేసీబీతో మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయితే అక్రమంగా మొరం తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను శనివారం అర్ధరాత్రి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా మొరం తవ్విన జేసీబీని మాత్రం పోలీసులు వదిలేయడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై మండలంలో జోరుగా చర్చ సాగుతోంది. పోలీసులు జేసీబీతో సహ ట్రాక్టర్లను పట్టుకున్న కొద్ది సేపటికే జేసీబీని వదిలేసినట్టు జోరుగా చర్చ సాగుతోంది. దీనికి ప్రజాప్రతినిధుల అండనా? లేక ఆర్థిక లావాదేవీలా? అని మండల వాసులు చర్చించుకుంటున్నారు.

ఉన్నతాధికారులకు ఫిర్యాదు

మొరం దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల తెలంగాణ ఉద్యమ నాయకులు వడ్డే రాజేందర్‌రెడ్డి, సాధు రాంరెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వారు నవతెలంగాణతో మాట్లాడుతూ ఇద్దరు విలేకరులు ఓ నాయకునితో కలిసి అక్రమ మొరం దందా చేస్తున్నారని తెలిపారు. పది రోజులుగా రాత్రి చెరువులో నుండి మొరం తరలిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వారి ఆదేశానుసారం శనివారం అర్ధరాత్రి పోలీసులు దాడి చేసి నాలుగు ట్రాక్టర్లు పట్టుకున్నారన్నారు. కాని జేసీబీ అక్కడే ఉందన్నారు. దాన్ని స్వాధీనం చేసుకొని పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వాల్టా చట్టం ప్రకారం సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండల అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు పత్రం



పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

గొప్పలు మానుకొని వాస్తవాలు ఒప్పుకోవాలి

నవతెలంగాణ-భైంసా



ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్‌పై అనవసరపు విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, గొప్పలు చెప్పుకోకుండా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి తానూర్ మండల బిజెపి అధ్యక్షులు చిన్నారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి సూచించారు. భైంసాలోని ఎస్ఎస్ కాటన్ ఇండస్ట్రీలో వారు మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే సాగునీటి రంగంపై నిర్లక్ష్యం చేయడం వల్లే నియోజకవర్గంలో రైతాంగం వెనుకబడిందన్నారు. గడ్డెన్నవాగు ప్రాజెక్టు నిర్మించి 20 సంవత్సరాలైనా ప్రధాన కాలువ సిసి లైనింగ్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదంటే మీ నిర్లక్ష్య వైఖరి ఏంటో ప్రజలకు అర్థమైందన్నారు. గుండెగాం నిర్వాసితులు ఇబ్బందులు పడుతుంటే అధికారంలో ఉన్న మీరు సమస్యను పరిష్కరించకుండా కాలయాపనచేయడం వల్ల ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారన్నారు. 28 ప్యాకేజ్ ద్వారా సాగునీరు అందిస్తానని ప్రగల్బాలు పలికి ఇప్పటికీ పనులు పూర్తి కాలేదన్నారు. అధికారమే పరమావధిగా భావిస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పార్టీలు మారడం మీకు అలవాటైందని, అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ వైపు చేరి గొప్పలు చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు. పట్టుమని పది నెలలు కూడా ప్రతిపక్షంలో ఉండకుండా అధికారపక్షం పంచన చేరడం ప్రజా తీర్పును అగౌరవపరచడమేనన్నారు. ఇకనైనా గొప్పలు చెప్పుకోకుండా వాస్తవాలు గ్రహించాలని వారు సూచించారు. సమావేశంలో ముధోల్ బిజెపి మండల అధ్యక్షులు పోతన్న, నాయకులు బాలాజీ యాదవ్, శేషారావ్ పటేల్, నర్సారెడ్డి ఉన్నారు.

నేడే రంజాన్..ఏర్పాట్లు పూర్తి



ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ముస్లిములు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగ గురువారం జరగనుంది. దీంతో 30 రోజుల ముస్లిముల ఉపవాస దీక్షలు ముగియనున్నాయి. రంజన్ పండుగను ఈద్-ఉల్-ఫితర్ అని కూడా పిలుస్తారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనాల కోసం ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానం సిద్ధమైంది. మున్సిపల్ అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. నమాజ్‌కు వచ్చే వారి సౌకర్యార్థం అన్ని సిద్ధం చేశారు. బుధవారం సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. పారిశుధ్యంతో పాటు నీటి ఇబ్బందులు రాకుండాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ గురువారం పండుగ నమాజ్ కోసం ఈద్గా మైదానంలో మున్సిపల్ తరపున ఏర్పాట్లు చేశామన్నారు. రోడ్డుపై కూడా నమాజ్ చేస్తారని, అక్కడ నీటితో రాత్రి శుభ్రం చేయడంతో పాటు దుమ్ముధూళి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు

ముస్లిముల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే. సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా కఠోరమైన ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. ఉదయం సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకూ ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. ఈ సమయంలో పచ్చి మంచి నీళ్ల కూడా తాగకుండా నిష్టగా ఉంటారు. ఆశలకు, కోర్కెలకు కళ్లెం వేస్తారు. ఆత్మను పరిశుభ్రం చేసుకుంటారు. మంచి పనులు, దానాలతో పుణ్యం సంపాదించుకునేందుకు పోటీ పడతారని చెప్పవచ్చు. రంజాన్ నెలలో ఓ వైపు ఉపవాసాలు, మరోవైపు ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం, ఆత్మ అన్నీ పరిశుద్ధమౌతాయని ముస్లిములు భావిస్తారు. జీవన గ్రంథమైన ఖురాన్‌కు అనుగుణంగా జీవితాన్ని తీర్చిదిద్దుకునేందుకు దేవుడు నెల రోజులపాటు ఉపవాసాలు నిర్ణయించారన్నది వారి నమ్మకం. కోపం, మదం, మోహం, అవినీతి, అహంకారం, దౌర్జన్యం లాంటి దుర్గుణాలను త్యజించాలని బోధించేదే రంజాన్ మాసమని నమ్ముతారు.

మహా సంకల్ప పాదయాత్ర ప్రారంభం

నవతెలంగాణ-నార్నూర్



లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష పరుల సంకల్ప పాదయాత్ర బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ మండలంలోని కొత్తపల్లి-హెచ్ బంజారా దీక్షభూమి నుండి పౌరాదేవి వరకు కొనసాగే మహా సంకల్ప పాదయాత్రను ధర్మ గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా ప్రేమ్ సింగ్ మహారాజ్‌ను సత్కరించి పాదయాత్రలో సేవాలాల్ మహారాజ్ పల్లకిని మోశారు. మండల కేంద్రంలో సేవాలాల్ దీక్ష పరులకు మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్ తాగు నీటి సౌకర్యం కల్పించారు. గంగాపూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రూపదేవ్ అరటి పండ్లు అందించారు. అదేవిధంగా తాడిహత్నూర్ గ్రామ పంచాయతీ సేవాలాల్ యూత్, మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్ ఆధ్వర్యంలో పులిహోరా, తాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, సేవాలాల్ ఉత్సవ కమిటీ జిల్లా కార్యదర్శి గజానంద్ నాయక్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. వేసవి కాలం కావడంతో పాదయాత్రలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాజు, నరహరి దాస్, మాజీ ఎంపీటీసీ రమేష్ రాథోడ్, చౌహన్ కిషోర్, జాదవ్ ఆనంద్ రావ్, జాదవ్ పరశురామ్ ఉన్నారు.

ఉట్నూర్ : మండలంలోని హస్నాపూర్ గ్రామంలో గ్రామస్తులు కలిసి సేవాలాల్ దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్, సేవాలాల్ భక్తులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హస్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సంత్ డాక్టర్ రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆవిష్కరించి మహా బోగ్ బండార్ చేశారు. సభ వేదికలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బంజార సోదరులు చెడు వ్యసనానికి దూరంగా ఉండి సేవలాల్ దీక్ష ధరించి ప్రేమ్ సింగ్ మహారాజ్ అడుగుజాడలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్, జేఏసీ అధ్యక్షులు నరేష్ జాధవ్, ఐటీడీఏ ప్రకాష్ రాథోడ్, శ్రీరాం నాయక్, భారత్ చవాన్, జగన్, గజానంద్ నాయక్, మాజీ సర్పంచ్ ఉపెందర్ నాయక్, నారాయణ్ నాయక్, కపిల్ జాధవ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగి మొక్కజొన్న పంట దగ్ధం



నవతెలంగాణ-భైంసా

మండలంలోని కుంసర గ్రామంలో మొక్కజొన్న చేను దగ్ధమైంది. పొలం పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో మంటలు చెలరేగి నిప్పు రవ్వలు పడడంతో రైతు మేడిపల్లి దేవేందర్‌కు చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. కష్టపడి పండించిన పంట రైతు కళ్ల ముందే దగ్ధం కావడంతో తీరని ఆవేదన మిగిల్చింది. నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేస్తున్నాడు.

మండలానికి పీహెచ్‌సీ మంజూరు



నవతెలంగాణ-సిరికొండ

మండలానికి నూతన పీహెచ్‌సీ మంజూరైంది. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్ కుమార్‌ను డిప్యూటీ డిఎంహెచ్ఓ మనోహర్ నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణం స్థలం గురించి చర్చించారు. కలెక్టర్ నుండి మండల కేంద్రంలో పీహెచ్‌సీ నిర్మాణానికి సంబంధించిన స్థలం గురించి ఉత్తర్వులు రాగానే స్థలాన్ని పరిశీలిస్తామని తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటన్న, గంగాధర్ పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రానున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసినంతరం ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్, మీడియా సెంటర్ ఏర్పాటు తదితర వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రవాణ, పార్కింగ్ సదుపాయాలతో పాటు భద్రత పరమైన అంశాలను నిశితంగా పరిశీలించి అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింల జాబితా తయారు చేసి తన వంతుగా ఉట్నూర్ పట్టణంలో 200 మందికి, నియోజకవర్గం 500 మందికి నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దాతలు సైతం ముందుకు వచ్చి సాయం చేయాలని కోరారు. ఉగాది క్రోధి నామ నూతన సంవత్సరం అందరికీ మంచి కలగాలని, పంటలు బాగా పండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని జామడ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ రాంబాబు విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం కోసం ఉట్నూర్, జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చేతులు పరిశుభ్రంగా కడిగి ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్ రాంబాబు సూచించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్లు చౌహన్ చరణ్ దాస్, సతవ్వ, వైద్య సిబ్బంది చౌహన్ సింధు, చౌహన్ కైలాష్, పాఠశాల హెచ్‌ఎం చౌహన్ నెహ్రూ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ మైనార్టీ ఇన్‌చార్జిగా సయ్యద్ ఇనాయక్ అలీ

నవతెలంగాణ-సిర్పూర్(టి)

కాంగ్రెస్ నియోజకవర్గం మైనార్టీ ఇన్‌చార్జిగా ఇనాయక్ అలీని ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్ ఆదేశాల మేరకు నియమించినట్టు రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకీల్ అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గం మైనార్టీ విభాగంలో పార్లమెంటు ఎన్నికల పర్యవేక్షకునిగా సయ్యద్ ఇనాయక్ అలీని నియామకం జరిగిన సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల సంక్షేమం కోసం వారి పక్షాన నిలబడి అందరికి ప్రభుత్వ పథకాల సంక్షేమం జరగాలని ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. మైనార్టీ ఇన్‌చార్జిగా ఎన్నికైన ఇనాయక్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ నా సేవలను గుర్తించి ఇన్‌చార్జిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడడానికి సైనికుడిల పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు ఇఫ్పత్ హుస్సేన్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ రకాల పోటీ పరీక్షలకు ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ ద్వారా 3 నెలల ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16 వరకు కాగజ్‌నగర్ పట్టణంలోని సాయితేజ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని, అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్ వసతితో కూడిన శిక్షణ ఇస్తామన్నారు. అర్హత ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9985274060, 8247299217 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

నీటి ఎద్దడి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- నిరంతర తాగు నీటి సరఫరాకు అధికారులకు ఆదేశం
- కెస్లా గూడ, ధనోర, సాంగ్వి గ్రామాల్లో గాలి పర్యటన



నవతెలంగాణ-కెరమెరి

నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి, వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వేసవికాలం పూర్తయ్యే వరకు ప్రతి ఇంటికి నిరంతర తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం మండలంలోని ధనోరా, కేస్లాగూడ, సాంగ్వి గ్రామాల్లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పర్యటించారు. ధనోర ఫిల్టర్ బెడ్, పంపు హౌజ్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం పూర్తి అయ్యే వరకు ప్రతి ఇంటికి నిరంతరాయంగా తాగునీటిని అందించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మిషన్ భగీరథ పథకం అమలుకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఒకరిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈని ఆదేశించారు. మిషన్ భగీరథ, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ల లీకేజీ సమస్యలపై వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పవర్ బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించి, పరీక్షించి తాగేందుకు ఉపయోగపడే నీటిని సరఫరా చేయాలన్నారు. గ్రామపంచాయతీలోని బోర్‌వెల్స్, మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి రోజు నీటిని సరఫరా చేయాలని, బోర్‌వెల్‌ల పనితీరు, పైప్‌లైన్ల లీకేజీలపై నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే 3 నెలలు ప్రతి ఇంటికి అందించేలా కార్యచరణ రూపొందించాలన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

సాంగ్వి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ వెంటకేష్ ధోత్రే సందర్శించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులు, రిజిస్టర్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి బోధన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నీడనిచ్చే మొక్కలను నాటాలని, వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి అనిల్ కుమార్, డిఈ రాకేష్, ఏఈలు విశ్వేశ్వర్, సంతోష్, టిడబ్ల్యూ ఏఈ నజీముద్దీన్, తహసీల్దార్ దత్తు ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణారావు, మండల నోడల్ అధికారి ఆడే ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

హామీ నెరవేరదేమీ..?

- గ్రంథాలయ నిర్మాణానికి లభించని మోక్షం
- భవనం లేక అవస్థలు పడుతున్న అభ్యర్థులు
- పట్టించుకోని అధికారులు.. కష్టాలు పడుతున్న నిరుద్యోగులు

విజ్ఞాన భాండాగారంగా పిలిచే గ్రంథాలయాల నిర్మాణాలకు మోక్షం లభించడం లేదు. ఆయా సంఘాల భవనాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వాలు అందరికీ ఉపయోగపడే గ్రంథాలయాలపై మాత్రం దృష్టిసారించడం లేదు. గెలిస్తే నిర్మిస్తామని ఎన్నికల సమయంలో హామీలిచ్చిన నేతలు గద్దెనెక్కగానే అలవోకగా మర్చిపోతున్నారు. ఫలితంగా జనం ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో మిగిలిపోతున్నారు. తాజాగా సిర్పూర్(టి) మండల కేంద్రంలో గ్రంథాలయ సౌకర్యం లేక అనేక మంది నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన అనేక మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. కొత్తగా కడుతామని ఉన్న భవనాన్ని కూల్చివేసిన అధికారులు మూడేండ్లు గడుస్తున్నా దాని ఊసెత్తడం లేదు. నూతన గ్రంథాలయం నిర్మాణానికి అడుగులు పడటం లేదు.



కూల్చివేసిన పురాతన గ్రంథాలయ భవనం

నవతెలంగాణ- సిర్పూర్(టి)

సిర్పూర్(టి) మండల కేంద్రంలో 1990లో గ్రంథాలయం కోసం భవనం నిర్మించగా.. పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో మూడేండ్ల క్రితం అధికారులు కూల్చివేశారు. గతంలో వర్షాల కారణంగా పాఠ్య పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, గ్రంథాలయ సామగ్రి పూర్తిగా నీటితో తడిసిపోయాయి. భవనం పై పెచ్చులు పడడంతో గ్రంథాలయానికి వెళ్లేందుకు భయపడేవారు. గ్రంథాలయంలో సుమారు 15 వేల పుస్తకాలు, తదితర సామగ్రి ఉండగా వర్షపు నీటితో తడిసి కొంతమేరకు చెడిపోయాయి. ఉన్న సామగ్రిని ప్రభుత్వ బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో ఓ గదిలో భద్రపరిచారు. గతంలో రేషన్‌బియ్యం ఉంచే గదిలో ప్రస్తుత గ్రంథాలయానికి సంబంధించిన సామగ్రిని భద్రపరిచారు.

ఇబ్బంది పడుతున్న అభ్యర్థులు..

గ్రంథాలయం లేకపోవడంతో పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు దూర ప్రాంతాలకు వెళ్లి పాఠ్య పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తెచ్చుకొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్కా భవనం నిర్మించాలని లేదంటే తాత్కాలికంగా ఖాళీ ఉన్న ప్రభుత్వ భవనంలోనే గదిని కేటాయించి గ్రంథాలయాన్ని కొనసాగించాలని గతంలో తహసీల్దార్‌కు స్థానిక యువకులు కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే గత కొన్ని రోజుల క్రితం మండలకేంద్రానికి వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి కూడా నిరుద్యోగులు, పాఠకులు సమస్యను విన్నవించారు. వెంటనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలో గ్రంథాలయానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ ఇప్పటివరకు గ్రంథాలయం ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. కాగా గ్రంథాలయ భవనం నిర్మాణానికి గతంలోనే నిధులు మంజూరయ్యాయని, భవన నిర్మాణానికి గ్రామ పంచాయతీ స్థలం కేటాయించకపోవడంతో పనులు చేపట్టడంలేదని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రంథాలయ నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు. గ్రంథాలయ భవనం గురించి నిర్వాకుడిని సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.


భవనం కూల్చివేయడంతో ఖాళీ స్థలం



పుస్తకాలను భద్రపరిచిన ఎంఎల్‌సీ పాయింట్ గోదాం

అధికారులు స్పందించాలి

- దోంగ్రె మాణిక్‌రావు, నిరుద్యోగి



నేను పీజీ వరకు చదువుకున్నాను. ప్రభుత్వం ప్రకటించిన వివిధ ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న పట్టణ ప్రాంతాలకు వెళ్లి చదువుకొనే స్తోమత లేక, అలాగే గ్రంథాలయం లేకపోవడంతో ఇంటి వద్దనే పుస్తకాలు తెచ్చుకొని చదువుకుంటున్నా. ఇప్పటికైనా మా నిరుద్యోగుల బాధలను తెలుసుకొని గ్రంథాలయాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నాం.

తాత్కాలిక భవనం ఏర్పాటుచేయాలి

- ఇఫ్పత్ హుస్సేన్, సామాజిక కార్యకర్త



గ్రంథాలయ భవనం లేక విద్యార్థులు, పాఠకులు, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి యొక్క బాధను అర్థం చేసుకొని అధికారులు స్పందించి గ్రంథాలయ భవనం నిర్మించే వరకు తాత్కాలిక భవనంలో గ్రంథాలయాన్ని ఏర్పాటుచేయాలి.

కొండెక్కిన చికెన్ ధరలు

- రూ.300 కిలో పలుకుతున్న కోడి మాంసం
- ఉత్పత్తి తగ్గడంతోనే అంటున్న జనం

నవతెలంగాణ-వాంకిడి

రంజాన్ పండుగ ముంగిట చికెన్ ధరలు భారీగా పెరగడంతో నాన్ వెజ్ ప్రియులకు షాక్ తగిలినట్టయింది. వారం రోజుల క్రితం చికెన్ కిలో రూ.200 నుంచి రూ. 240వరకు, స్కిన్ లెస్ కిలో రూ.250, బోన్ లెస్ రూ.300 వరకు రిటైల్ మార్కెట్లో విక్రయించారు. అయితే ఎండాకాలంలో కోళ్ల మరణాల రేటు ఎక్కువగా ఉండటం ధరలు పెరగడానికి అసలు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. వేడిని తట్టుకోలేక కోళ్ల పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతుండటంతో రైతులు నష్టపోతున్నారు. ఇక వారం క్రితం కిలో కోడి మాంసం ధర రూ.200 నుంచి రూ.220 వరకు ఉండేది. వేసవిలో కోళ్ల సరఫరా తక్కువగా ఉండటం



కూడా ధరల పెరుగుదల కారణమవుతోంది. పౌల్ట్రీ రైతులు ఎయిర్ కూలర్ల ఏర్పాటు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ కోళ్లను పెంచుతున్నారు. అధిక డిమాండ్, తక్కువ సరఫరా కారణంగా ఈ నెలలో ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ నెలలో ఈద్ ఉల్ ఫితర్ తర్వాత భారీగా పెళ్లిళ్లు జరుగుతుండటంతో చికెన్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో మెనూను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. చికెన్ ధరలు పెరగడమే ఇందుకు కారణమని ఫుడ్ కేటరర్లు కూడా చెబుతున్నారు. ఎండల తీవ్రత ఇలాగే కొనసాగితే ముున్ముందు భారీగా ధరలు పెరిగే అవకాశం ఉంది. అయితే రంజాన్ సందర్భంగా మైనార్టీ సోదరులు ఎక్కువగా నాన్ వెజ్ తింటారు. అయితే పండుగ సందర్భంగా ధరలు పెరగడం షాక్ లాంటిదే. ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 300 పలుకుతుంది. స్థానికంగా ఉత్పత్తి లేక ఇతర ప్రాంతాల నుంచి వీటిని దిగుమతి చేసుకోవడం కూడా ధరలకు మరో కారణంగా చెబుతున్నారు.

యథేచ్ఛగా మట్టి దందా

- పగలూరాత్రి తేడా లేకుండా తరలింపు
- అక్రమార్కుల అడ్డగోలు దందా
- పట్టించుకోని అధికారులు


మోసం చెరువు నుంచి ఇటుక బట్టీకి ట్రాక్టర్లో తరలిస్తున్న మట్టి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల ప్రభుత్వ భూముల నుంచి మొరం, చెరువులు, పొలాల నుంచి మట్టి అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. కొందరు అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టి మొరం, మట్టిని ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే చెరువులు, అసైన్డ్ భూముల్లో తవ్వకాలు సాగిస్తుండడంతో రూపాయాలు లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది. కాగజ్‌నగర్ మండలంలోని పంచశీలనగర్ శివారులోని అసైన్డ్ భూమిలో ఓ రాజకీయ నాయకుని కుమారుడు ఏకంగా జేసీబీతో తవ్వకాలు చేపట్టి వెంచర్లకు రవాణా చేసి లక్షలు గడిస్తున్నాడు. ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ యజమానులకు ముందుగానే సమాచారం అందించి రెవెన్యూ సిబ్బంది అక్రమార్కులకు సహకరిస్తున్నారని విమర్శలున్నాయి. నిఘా పెట్టి చర్యలు చేపడుతున్నామని రెవెన్యూ అధికారులు చెబుతున్నా ఈ అక్రమ దందా వ్యాపారంలో పాత్ర ఉన్న రాజకీయ నాయకుల మొరం, మట్టి తరలింపు ట్రాక్టర్లను పట్టుకోవడం లేదనే విమర్శలున్నాయి.

ఏం జరుగుతోంది..?

కాగజ్‌నగర్ పట్టణ శివారులోని బోరిగాం, సీబాబుకాలనీ, జీడిచేను, భట్టుపల్లి, లక్ష్మీనగర్, ఈజ్‌గాం, పంచశీలనగర్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోగా ఎక్కడ పడితే అక్కడ లే అవుట్ లేకుండానే వెంచర్లు వెలిశాయి. వీటికి తోడూ పట్టణ, మండలంలో గృహ నిర్మాణాలకు మొరం మట్టి అవసరం కావడంతో మట్టి వ్యాపారం అక్రమార్కులకు పంటపండిస్తోంది. మొరం, నల్లమట్టి యథేచ్ఛగా వెంచర్లకు, ఇటుక బట్టీలకు రవాణా అవుతోంది. మండలంలోని మండువ చెరువు, మోసం, గొల్లగూడ చెరువుల నుంచి నల్ల మట్టి తరలిపోతోంది. పగలు రాత్రి తేడా లేకుండా మట్టి ట్రాక్టర్లను యథేచ్ఛగా వెంచర్లకు తరలిస్తున్నారు. మట్టి తరలింపులో కొందరు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. అక్రమ మొరం మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకున్న దాఖలాలు లేవు. ఒక వేల పట్టుకున్నా సామాన్యులవి మాత్రమే కాగా రాజకీయ నాయకుల ట్రాక్టర్లకు మినహాయింపు ఇస్తున్నారనే విమర్శలున్నాయి. చెరువుల తూము సమీపంలో మట్టి తవ్వకాలు చేయడంతో నీటి సామర్థ్యం పెరిగినట్లయితే చెరువు కట్టలకు గండిపడే ప్రమాదం పొంచి ఉంది.

నిబంధనలు బేఖాతరు

ప్రభుత్వ ప్రయివేటు భూముల్లో మొరం, మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మండల రెవెన్యూ, భూగర్భ గనుల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ మేరకు వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి తవ్వకాలు చేపట్టాలి. ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయమై కాగజ్ తహసీల్దార్ కిరణ్‌ను నవతెలంగాణ సంప్రదించగా మట్టిని తరలించే వారిపై తగు చర్యలు చేపడుతున్నామన్నారు. అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకుని సీజ్ చేస్తామన్నారు.


మండువ చెరువు నుంచి ఇటుక బట్టీకి తరలిస్తున్న మట్టి


కాగజ్‌నగర్ పట్టణం ఆదర్శనగర్ గుండా అర్ధరాత్రి ట్రాక్టర్లో తరలిస్తున్న మట్టి

ప్రత్యామ్నాయ పంటలతో అధిక దిగుబడులు

- కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివకృష్ణ



నవతెలంగాణ-కెరమెరి

ప్రత్యామ్నాయ పంటలను పండిస్తూ రైతులు అధిక దిగుబడి సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం బెల్లంపల్లి కోఆర్డినేటర్, వ్యవసాయ శాస్త్రవేత్త శివకృష్ణ అన్నారు. సబ్సీడీపై చిన్న సాకడ గ్రామానికి చెందిన రైతులకు నువ్వులు పంపిణీ చేశారు. వారు పండిస్తున్న నువ్వుల పంటలను బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. తమ సంస్థ ద్వారా సబ్సిడీపై అందించిన నువ్వుల పంటలను రైతులు పండించడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయంపై మరింత దృష్టి సారించి ఆర్థిక లాభాలు గడించాలన్నారు. పంటలు పండించడంలో రైతులకు మెలకువలు, సహకారాలు అందించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. అనంతరం సాకడ గ్రామానికి చెందిన రైతులు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త శివకృష్ణను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తిరుపతి, సతీష్, రైతులు పెందూర్ ఆనందరావు, పెందూర్ జలపతిరావు, పెందూర్ దంబిరావు, శ్రీనివాస్ ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలపై సమావేశం

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలపై బుధవారం సమావేశం నిర్వహించారు. మండలంలో 66 అమ్మ ఆదర్శ పాఠశాలలున్నాయి. వాటిని నిర్మించడానికి వీఓ, ప్రెసిడెంట్, కన్వీనర్, ప్రధానోపాధ్యాయులతో దానికి సంబంధించిన అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఇందులో కమిటీ వేసి చేయాల్సిన పనుల గురించి చర్చించారు. వంద శాతం హాజరు ఉండేలా చూడాలని, బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, పాఠశాలలో ఉన్న ప్రధాన సమస్యలు కరెంటు, తాగునీరు, మరుగుదొడ్లు మొదలైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్, ఎంఈఓ మణుకుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

దొంగతనాల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- మందమర్రి

గత వేసవిలో జరిగిన దొంగతనాల ఘటనలు పునారావృతం కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శశిధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా సంస్థలకు సెలవులు కావడంతో విహార యాత్రలు, తీర్థ యాత్రలు, సొంత ఊర్లకు వెళ్లేవారు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటి పక్కన వారికి పరిసరాలను గమనించాల్సిందిగా చెప్పాలన్నారు. ఊరుకు వెళ్లే సమయంలో ఇళ్లల్లో నగదు, బంగారాన్ని బ్యాంక్ లాకర్ లేదా సమీప బంధువుల వద్ద పెట్టుకోవాలని తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తు తెలియని వ్యక్తులు టార్గెట్ చేసి దొంగతనాలకు పాలుపడే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొత్తవారు, గుర్తు తెలియని వ్యక్తులు, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 100కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పనుల రికార్డులను తనిఖీ బృందానికి అందజేయాలి

నవతెలంగాణ-మందమర్రి



ఉపాది హామీ పనుల రికార్డులను మొత్తం తనిఖీ బృందానికి సమర్పించాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ ఎస్ రాజేశ్వర్ అధ్యక్షతన ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సామాజిక తనిఖీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని ఉపాది హామీ పనులకు సంబందించిన రికార్డులను ఏప్రిల్ 11లోగా తనిఖీ బృందానికి సమర్పించవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ చేతుల మీదుగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఫీల్డ్ మీద పని చేసే కూలీలకు పంచాలని కార్యదర్శులకు అందచేశారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి భీరయ్య, అడిషనల్ ప్రోగ్రామ్ అధికారి రజియా, సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఎస్టీఎం, ఎస్ఆర్పీ, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిరంతరం తాగునీటి సరఫరాకు చర్యలు

● మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్



వేసవిలో ప్రతి ఇంటికి నిరంతరంగా తాగునీరు సరఫరా చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని గోసేవ మండల్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ తాగునీటి సరఫరా నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి వేసవికాలం పూర్తయ్యే వరకు తాగునీరు సరఫరా చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నిరంతరంగా నీరు సరఫరా చేసేందుకు కార్యచరణ ప్రకారం చర్యలు చేపడుతున్నామని, నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పవర్బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు మిషన్ భగీరథ, బోర్వెల్ల ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలు, నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పైప్‌లైన్ల లీకేజీ సమస్యలు, బోర్వెల్ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పున:రుద్ధరించేలా పనులు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వచ్చే 3 నెలలు ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, డీఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు సీఎంఆర్ పూర్తి చేయాలి

● మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని రైస్ మిల్లులకు నిర్దేశించిన సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భారత ఆహార సంస్థ గోదామును అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గోపాల్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఆర్ ప్రక్రియలో భాగంగా భాగంగా రా రైస్ మిల్లులు ప్రతి రోజు 1 ఎసీకే, బాయిల్డ్ రైస్ మిల్లులు 2 ఏసీకే పూర్తి చేసేలా చర్యలు తీసుకొని లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాలలో ఎఫ్‌సీఐ గోదాము స్థలం కేటాయించకపోవడంతో బియ్యం దిగుమతిలో





ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైస్ మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కరీంనగర్ డివిజనల్ మేనేజర్‌తో మాట్లాడి వాగన్ మూమెంట్ త్వరితగతిన చేపట్టి జిల్లాలోని మిల్లర్లు సీఎంఆర్ బియ్యం దిగుమతి పెరిగే విధంగా ఎఫ్‌సీఐలో స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల సంస్థ మేనేజర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ ధాన్యాన్ని ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైస్‌మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పట్టణంలోని బుధవారం అనుకుంట, బంగారుగూడ గ్రామాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తి తీర్చుతున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. వారి స్ఫూర్తితో మరింత మంది ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి-వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాయిన్ వార్ గంగారెడ్డి, గిమ్మ సంతోష్, చారి, మంచాల మల్లయ్య, సత్యనారాయణ, మంచాల పోతన్న, అఫ్రోజ్, గంగారెడ్డి, భూమయ్య, స్థానిక మాజీ ఎంపీటీసీ సోమన్న, షకీల్, రషీద్ ఉల్ హక్, కయ్యూమ్, తానాజీ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో డ్రైనేజీ పనులను బుధవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగానే డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, 23వ వార్డ్ కౌన్సిలర్ ఆగల్ డ్యూటీ రాజు పాల్గొన్నారు.

ఎస్ఆర్పీ-1 గనిలో ఐఎన్టీయూసీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నస్పూర్



ఐఎన్టీయూసీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎస్ఆర్పీ-1 గనిలో బుధవారం ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ సభ్యత్వ నమోదు చేయడం చేపట్టినట్లు తెలిపారు. ఈ దేశంలో కార్మిక వర్గం కోసం అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించి పెట్టిన ఘన చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం, నేడు దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన అతిపెద్ద కార్మిక సంఘం ఐఎన్టీయూసీ మాత్రమేనని అన్నారు. సింగరేణిలో కూడా కార్మికుల హక్కుల కోసం బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో పోరాటాలు కొనసాగిస్తూనే యాజమాన్యంతో, ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ అనేక హక్కులు సాధించి పెడుతున్నామన్నారు. కార్మికులు స్వచ్ఛందంగా ఐఎన్టీయూసీ సభ్యత్వం స్వీకరించి మీ దగ్గర ఉన్న ఇతర కార్మికులను కూడా సభ్యత్వం చేయించాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టీయూసీ నివేస్తున్న సభ్యత నమోదు కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా చరిత్ర సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ సమితి సభ్యులు భీంరావు, కేంద్ర కమిటీ నాయకులు గరిగే స్వామి, కళవేన శ్యామ్, ఫిట్ సెక్రెటరీ రావుల అనిల్, ఏరియా కార్యదర్శి ఎం.వెంకటేష్, పి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కే.వెంకటేష్ పాల్గొన్నారు.



బీఎస్పీలో చేరికలు జిల్లా కమిటీలో పదవులు

నవ తెలంగాణ-మందమర్రి

మందమర్రి ప్రెస్ క్లబ్‌లో బుధవారం బీఎస్పీ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీలో కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి జిల్లా కమిటీలో చోటు కల్పించారు. జిల్లా కార్యదర్శిగా గుడికందుల తిరుపతిని నియమించారు. మామిడిపెల్లి ప్రకాష్, ధర్మపురి శ్రీనివాస్‌లు కొత్తగా చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి కాదాసి రవిందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కట్ట పవన్ కుమార్, జిల్లా ఇన్‌చార్జి సిరికొండ బోస్, జిల్లా జనరల్ సెక్రెటరీ రమేష్ చంద్ర, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు ధుగుట రాజకుమార్ పాల్గొన్నారు.

కాకా కుటుంబాన్ని విమ్మర్శిస్తే సహించేది లేదు

నవతెలంగాణ-జైపూర్



కాకా గడ్డం వెంకటస్వామి కుటుంబాన్ని విమ్మర్శించే నైతిక హక్కు బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్‌రావుకు లేదని, ఆయన బహిరంగంగా కాక కుటుంబానికి క్షమాపణ చెప్పాలని జైభీం సైనిక్ దళ్ చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు శీలం వెంకటేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాక వెంకటస్వామి కుటుంబ వారసుడు గడ్డం వంశీకృష్ణతో పాటు వారి కుటుంబానికి చెందిన మీడియాపై అనుచిత వాఖ్యలు చేయడం తగదని అన్నారు. దళితుల ఎదుగుదల ఓర్వలేకపోతున్నారని, దళితులు అగ్రకులాల వారిని పెండ్లి చేసుకుంటే తప్పుపట్టడం బాధాకరమని అన్నారు. దళితులు రాజకీయంగా ఎదుగడం ఇష్టం లేని బీజేపీ నాయకుడు యువ నాయకుడైన కాక వారసత్వంగా ఆయన మనుమడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలువబోతుండటం ఓర్వలేకపోతున్నారని పేర్కొన్నారు. వంశీకృష్ణ గెలుపు కోసం పెద్దపల్లి పార్లమెంట్ పరిధి ఎమ్మెల్యేలను ఐక్యం చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపైన అనుచిత వాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ నాయకులు బహిరంగంగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశంతో పాటు జైపూర్ మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మన్, జనంపల్లి బానేష్, బొజ్జ మల్లేష్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-నస్పూర్

లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతపై వివరించడం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులతో హోమ్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల కల్పనపై సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు గేటెడ్ కమ్యూనిటీలు, ఆర్‌డబ్ల్యూఏల ప్రతినిధులతో ఓటింగ్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం, 22 నుండి 28వ తేదీ వరకు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ద్వారా ఎన్నికల భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. స్వయం సహాయ సంఘాలు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలతో పాటు పారిశ్రామిక ప్రాంతాలు, ఇత కార్యాలయాలలో సంఘ సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 29 నుండి మే 5వ తేదీ వరకు వాక్ టు పోలింగ్ స్టేషన్, 5కె రన్ కార్యక్రమాల ద్వారా బూత్ అవగాహన బృందాలతో పోలింగ్ శాతాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు మే 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్/ఎన్‌సీసీ/భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో, వాట్సాప్ గ్రూపుల ద్వారా చాంబర్ ఆఫ్ కామర్స్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు ఈద్గా మైదానం సిద్ధం

నవతెలంగాణ-జన్నారం



రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల శివారులో ఉన్న ఈద్గాల వద్ద పారిశుధ్య పనులు పూర్తయ్యాయి. రంజాన్ పండుగ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పోన్కల్ గ్రామ శివారులో ఉన్న ఈద్గా వద్ద పిచ్చి మొక్కల తొలగింపును పూర్తి చేశామని గ్రామ పంచాయతీ ఈఓ రాహుల్ తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో కూడా రంజాన్ పండుగకు ఈద్గాలు ముస్తాబయ్యాయి. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఈఓ రాహుల్ తెలిపారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ADILABAD
ARB. No. 102 of 2023

Between:-
M/s.Manyasree chits (India) Pvt. Ltd., Br.Mancherial ....Disputant
And
Gadamalla Shankaraiah & Others ...Opponents

To
OP-4. SHYAMALA KIRAN KUMAR, S/o. MANOHAR, Age:37 yrs., Occ: Laxmi Ganapathi Kiranam, R/o. Shop No.4. Bharath Colony, Somagudem, Mdl: Bellampalli, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT ADILABAD
ARB. No. 104 of 2023

Between:-
M/s.Manyasree chits (India) Pvt. Ltd., Br.Mancherial .... Disputant
And
Uppari Shankar & Others .... Opponents

To
OP-2. DURGAM KRANTHI, S/o. RAMESH, Age:26 yrs., Occ: JMET Shanthikhani BPL, R/o. H.No.34-54, Yapal Old Bus Stand, Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP-3. CHATLA THIRUPATHI, S/o. NARSAIAH, Age:48 yrs., Occ: General Mazdoor RK-8 Incl, R/o. H.No.7-18, Narlapur, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP-4. KONTU SATHYANARAYANA, S/o. RAJANARSU, Age:40 yrs., Occ: SGT. MPPS, Narsinghapur, R/o. H.No.41-12/5, Medaribasthi, Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT ADILABAD
ARB. No. 106 of 2023

Between:-
M/s.Manyasree chits (India) Pvt. Ltd., Br.Mancherial Disputant
And
Uppari Shailaja & Others ... Opponents

To
OP-2. IRUGURALA THIRUMALA, W/o. SATHYANARAYANA, Age:39 yrs., Occ: SGT.MPPS, Awadam, R/o. H.No.41-12/5, Medaribasthi, Old Bus Stand Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP-3. KONTU SATHYANARAYANA, S/o. RAJANARSU, Age:40 yrs., Occ: SGT.MPPS, Narsinghapur, R/o. H.No.41-12/5, Medaribasthi, Old Bus Stand Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 108 of 2023

Between:-
M/s.Manyasree Chits (India) Pvt. Ltd., Br.Mancherial ... Disputant
And
Allakatla Prameela & Others ... Opponents

To
OP-2. SERU JOGA RAJU, S/o. ANJAIAH, Age:47 yrs., Occ: Electrician, RK-5 Incl, R/o.Q.No. D-372, A Zone, Kakatiya Colony Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court of: the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 109 of 2023

Between:-
M/s.Manyasree Chits (India) Pvt. Ltd., Br.Mancherial ...Disputant
And
Soppari Rajesh & Others .... Opponents

To
OP-1. SOPPARI RAJESH, S/o. RAJAMALLU, Age:49 yrs., Occ: General Mazdoor, SRP-1 Incl, R/o. Q.No. SD-634, A Zone Shivaji Nagar, Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.
OP-2. KARU RAMAPRAKASH, S/o. APPA RAO, Age:30 yrs., Occ: SF/MS-SRP-3 Incl, R/o. Q.No.SD-327, Naspur Colony, Near Dispensary, Mdl: Naspur, Dist: Mancherial.
OP-4. GUNIGANTI YESURAJU, S/o. YESU RATHNAM, Age:37 yrs., Occ: General Mazdoor, RK-1 A Incl, R/o. Q.No.D-503, 3rd Zone Mandamarri, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 110 of 2023

Between:-
M/s.Manyasree Chits (India) Pvt. Ltd., Br.Mancherial .... Disputant
And
Jadi Rakesh Kumar & Others ....Opponents

To
OP-1. JADI RAKESH KUMAR, S/o. MALLAIAH, Age:34 yrs., Occ: Pvt. Employee, R/o.H.No. 4-7, Muthyampalli, Mdl: Kasipet, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 112 of 2023

Between:-
M/s.Manyasree Chits (India) Pvt. Ltd., Br.Mancherial .... Disputant
And
Jadhav Prathibha & Others ... Opponents

To
OP-1. JADHAV PRATHIBHA, D/o. DATTARAM, Age:35 yrs., Occ: H.P.Grade-II, ZPSS, Chakapalli, R/o. H.No.1-1/15, Maruthi Nagar, Mancherial, Dist: Mancherial. SAVAIRAM
OP-3. RATHOD NARENDER, S/o. SAVARAM, Age:41 yrs., Occ: SGT.MPPS, Jendaguda, R/o. H.No.1-1/15, Maruthi Nagar, Mancherial, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 107 of 2023

Between:-
M/s.Manyasree chits (India) Pvt. Ltd., Br.Mancherial ... Disputant
And
Allakatla Nagaraju & Others ... Opponents

To
OP-3. KOMMU POCHAIAH, S/o. MALLESH, Age:53 yrs., Occ: Coal Cutter, Kasipet Mine, R/o. H.No.6-47, Sandralpeta Mdl: Kasipet, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 113 of 2023

Between:-
M/s.Manyasree Chits (India) Pvt. Ltd., Br.Mancherial ... Disputant
And
Ragula Ramesh & Others ... Opponents

To
OP-3. JADHAV PRATHIBHA, D/o. DATTARAM, Age:35 yrs., Occ: H.P Grade-II ZPSS, Chakapalli,R/o.H.No. 1-1/15, Maruthi Nagar, Mancherial, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 114 of 2023

Between:-
M/s.Manyasree Chits (India) Pvt. Ltd., Br.Mancherial ... Disputant
And
Aitha Jagadeeshwer & Others .... Opponents

To
OP-1. AITHA JAGADEESHWER, S/o. SAMMAIAH, Age:52 yrs., Occ: General Mazdoor, SRP-1 Incl, R/o. H.No.2-58/1, Gugnapalli, Mdl: Chennur, Dist: Mancherial.
OP-3. SEELAM VENKATESHWAR RAO, S/o. NARASIMHA MURTHY, Age:57 yrs., Occ: Bit Sharpner, SRP-1 Incl, R/o. H.No.20-258, Near Ramalayam A Zone Ramakrishnapur, Mdl: Mandamarri, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB. No. 117 of 2023

Between:-
M/s.Manyasree chits (India) Pvt. Ltd., Br.Mancherial ....Disputant
And
Gadamalla Shankaraiah & Others ... Opponents

To
OP-4. DEVA RAMESH, S/o. CHANDRAIAH, Age:39 yrs., Occ: General Mazdoor, Shanthikhani BPL, R/o.H.No. 5-35, Akenapalli, Mdl: Bellampalli, Dist: Mancherial.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **27-04-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex-parte.

// By the Order of the Court //
Sd/-
(Beerukuri Ravi Prasad Rao)
Foreman for the Disputant, Mancherial

ఈద్గా మైదానంలో ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా మైదానంలో మైనార్టీ సోదరులకు ప్రార్థనలో ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేశారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమందర్ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో చర్చించి ఈద్గా మైదానంలో చేస్తున్న ఏర్పాట్లపై ఆరా తీశారు. పలు సూచనలు తెలియజేశారు. అలాగే నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఎలాంటి ఇబ్బందులున్న తనను సంప్రదించాలని కోరారు.

చిచ్‌ధరి ఖానాపూర్‌లో వైద్యశిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



మండలంలోని అంకోలి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రూరల్ మండలంలో చిచ్‌ధరి ఖానాపూర్‌లో బుధవారం యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. సబ్ సెంటర్‌లో రోగులను వైద్యులు పరీక్షించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బొమ్మెత సుభాష్, మర్సకోల లక్ష్మీ బాయి, కోడప యశోదా, ఆకాంక్ష, ఆరోగ్య కార్యకర్తలు నారాయణ, సత్యవతి, శైలజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

షీటీం ఆధ్వర్యంలోఅవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని పొచ్చెర హై స్కూల్‌లో విద్యార్థులకు షీటీం పని తీరుపై అవగాహన కల్పించారు. షీ టీం ఇన్‌చార్జి బి.సుశీల పిల్లలకు షీటీం విధులు, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన, వాళ్లతో ఫోటోలు దిగే మోసం చేసిన, ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన టీం నెంబర్ 8712659953కు కాల్ చేయాలని సూచించారు. మైనర్ అమ్మాయిలకు పెళ్లి జరుగుతున్న దృష్టికి వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 100 కి కాల్ చేయాలని సూచించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప విగ్రహానికి వెండి కిరీటం విరాళం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సిర్పూర్(టి) మండలం రుద్రపూర్‌లో ఈనెల 21న అయ్యప్ప ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్ అయ్యప్ప స్వాములు మూలవిరాట్‌కు వెండి కిరీటం తయారీకి సంబంధించిన రూ.1,01,111 విరాళంగా నిర్వహణ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల వేణుగోపాల్, వెంకట్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల మండలంలో అయ్యప్ప ఆలయం ప్రారంభోత్సవం చేయడం శుభసూచకమన్నారు. ఆలయ నిర్వహణ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి భాస్కర శర్మ, ఆసిఫాబాద్ అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు వినాయక్, శ్రీనివాస్, హరీష్, సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వానం

రుద్రాపూర్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కలిసి ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కరశర్మ, నిర్వహణ కమిటి సభ్యులు దాసు, కనకయ్య పాల్గొన్నారు.

19 మందికి శస్త్రచికిత్సలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షా శిబిరంలో ఆపరేషన్లు అవసరమైన 19 మందిని బుధవారం బెల్లంపల్లికి తరలించి ఆపరేషన్లు చేయించారు. వీరికి సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, అనిత దంపతులు భోజన సదుపాయంతో పాటు ప్రయాణ ఛార్జీలు అందించారు. బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రి వారి సహకారంతో వీరికి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

నేడు మహాత్మా జ్యోతి బాపూలే జయంతి

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గురువారం నిర్వహించే మహాత్మా జ్యోతిబాపులే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మాలీ సంఘం మండల అధ్యక్షుడు వడాయి బాపురావు తెలిపారు. ఉదయం జెండా వందనం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రంజాన్ పండగ వెలుగులు నింపాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బిన్ యహీయా(తారిక్) అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి రంజాన్ ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

వయోధికుల సమస్యలు పరిష్కరించే వారికే మద్దతు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

వయోధికుల సమస్యలు పరిష్కరించే వారికే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మా మద్దతు ఉంటుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ్మారావు అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఈ మేరకు తీర్మాణించినట్లు తెలిపారు. వయోధికులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో కార్యాలయం కోసం రెండెకరాల భూమి కేటాయించాలని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, అన్ని ప్రభుత్వ ప్రయివేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్యం, అన్ని మున్సిపాలిటీలలో వయోధికులకు ఇంటిగ్రేటెడ్ డేకేర్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని, రైల్వే ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని, తల్లిదండ్రులు, వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం సవరణ బిల్లు 2019ను పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు.

ఫూలే, ఆంబేద్కర్ బాటలో నడుద్దాం

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి

నవతెలంగాణ-జైపూర్



సమావేశంలో మాట్లాడుతున్న సంకె రవి

సామాజిక సేవకు అంకితమైన సావిత్రిబాయి పూలే, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ ఆంబేద్కర్ బాటలో నడుద్దామని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సంకె రవి అన్నారు. బుధవారం చెన్నూర్ పట్టణంలో సావిత్రిబాయి పూలే, ఆంబేద్కర్ జన జాతరను పురస్కరించుకుని సామాజిక, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూలే, ఆంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రజలు అక్షరాభ్యాసం చేసి విజ్ఞానవంతులు కావాలన్న సంకల్పంతో సావిత్రిబాయి పూలే అందరికి చదువు నేర్పించడంతో పాటు మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి మొట్టమొదటి వ్యక్తి పూలే అని గుర్తు చేశారు. అదేవిధంగా బీఆర్ ఆంబేద్కర్ సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసి నిమ్న వర్గాల అభివృద్ధి కోసం పాటుపడాలని, ఓటు హక్కు ప్రతి ఒక్కరికి కల్పించారని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో పని చేసిన వారందరికి హక్కులు కల్పిస్తూ ఆంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని ఇప్పుడు మార్చి 3 వేల సంవత్సరాల నాటి మనుస్మృతిని అమలు చేయడం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సంఘాలు, అభ్యుదయవాదులు, ఆంబేద్కర్ సంఘాల వారందరు దీనిని ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి మన హక్కులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని మహనీయుల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు బొడంకి చందు, దుర్కె మోహన్, సిద్ధం సమ్మక్క, గావిడి భూదేవి, నాగజ్యోతి, బండారు రాజేశ్వరి, బోండ్ల సరిత, చెక్కుల మారన్న, కుందారపు తిరుపతి, నాగుల మహేష్, రాసకట్ల పోచం, ఆర్ఎం ఖాన్, గావిడి సుజాత, సరిత, తొర్రం లక్ష్మి, తులశమ్మ, మదునక్క పాల్గొన్నారు.

జైళ్ల ఉన్నతీకరణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సుప్రీం కోర్టు సూచనల మేరకు జిల్లాలలో ప్రస్తుతం ఉన్న జైళ్లను ఉన్నతీకరించి, విస్తరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎంవీ రమేష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న జైళ్లను విస్తరించడం, తదనుగుణంగా కావాల్సిన భూమి అవసరాన్ని చూసేందుకు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రత్యేక ఉపకారాగారం విస్తరించి ఉన్న స్థలం, విచారణలో ఉన్న ఖైదీలకు కావాల్సిన సౌకర్యాలు, జైలు సామర్థ్యం, ఉన్నతీకరణలో భాగంగా జైలు ఎస్‌ఓపీ ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాలు, ఖైదీలకు కావాల్సిన వైద్య సేవలు, అందిస్తున్న చికిత్స, ములాఖత్ తదితర అంశాలతో పాటు విచారణలో ఉన్న ఖైదీలకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించడం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీలో చైర్మన్‌గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సభ్యులుగా డిస్టిక్ మాజిస్ట్రేట్(అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఆఫ్ ది డిస్టిక్, సీనియర్ సూపరింటెండెంట్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కన్వీనర్‌గా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సభ్యులుగా జిల్లాలో అనుభవం కలిగిన మహిళా న్యాయ అధికారి, జైలు సూపరింటెండెంట్, జిల్లా సబ్ జైల్ అధికారి, మహిళా జైల్ సూపరింటెండెంట్ మహిళా బరాక్స్ లు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జె. అనంతలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి వి. లోకేశ్వర్ రావు, అదనపు ఎస్పీ సదయ్య, సబ్ జైల్ సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

రేపు ఉపాధి కూలీల సమస్యలపై జిల్లా సదస్సు

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంక రాఘవులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఈ నెల 12న ఉపాధి హామీ కూలీల సమస్యలు-పరిష్కార మార్గాలు అనే అంశంపైన జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా రాఘవులు తెలిపారు. బుధవారం సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ఉపాధి హామీ కూలీలు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పని ప్రదేశంలో తగిన సౌకర్యాలు మంచినీరు, టెంట్, మెడికల్ కిట్, పని ముట్లు సౌకర్యాలు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. 13 నుండి 15 వారాల ఉపాధి పెండింగ్ బిల్లులు ఉన్నాయని వాటిని వెంటనే కూలీల ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందోని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ వ్యతిరేక విధానాలు, జిల్లాలోని సమస్యలపై ఈ జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శుక్రవారం ఉదయం10 గంటలకు నిర్వహించే సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు, ముఖ్య అతిథిగా హాజరైవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ స్వామి, సహాయ కార్యదర్శి కె ఆశన్న, నాయకులు భీంరావు, మంజుల, పూసం సచిన్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరుస్తాం

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రంలో ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలుపరుస్తున్నామని, భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ పునరుద్ఘాటించారు. మండలంలోని బూరుగూడ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌తో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ముందుగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు పరుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, రూ.10లక్షల ఆరోగ్య బీమా, ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రం, దేశంలో ఒకే పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చరణ్, మాజీ ఎంపీటీసీ మెకర్తి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేకర్తి కాశయ్య, కాంగ్రెస్ నాయకులు గాజుల గురుమూర్తి, మేకర్తి అరుణ్, నాగేష్, గాజుల లింగం మూర్తి, మరిషెట్టి కృష్ణమూర్తి, సలాం, ఆసిఫ్ పాల్గొన్నారు.

రెబ్బెన : ప్రచారంలో భాగంగా రెబ్బెన, గోలేటి గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణ పర్యటించి గ్రామస్తులతో సమావేశమయ్యారు. దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని గోలేటిలో పార్టీలో భారీ చేరికలు జరిగాయి. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి సుగుణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సిరికొండ జనక్ ప్రసాద్, కుమ్మరి మల్లేష్, కుమ్మరి సంతోష్, కొత్తగా చేరిన వారందరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, నాయకులు జువాజీ అనిల్‌గౌడ్, లావుడ్య రమేష్, దుర్గం దేవాజీ, దుర్గం సోమయ్య, మోడెం సుదర్శన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-ఉట్నూర్



రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని సాలేవాడ(కె) గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆ మహనీయుడి సిద్ధాంతాలు, ఆలోచనలను నిత్య జీవితంలో పాటించినప్పుడే అదే ఆ మహనీయుకి మన మిచ్చే నిజామైన నివాళి అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆ మహనీయుడి బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు మహిళ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, దళిత, బహుజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పాఠశాలల మరమ్మతులు, తాగునీటి సరఫరా, వేసవి ఉష్ణోగ్రతలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, జిల్లాలలో కేటాయించిన మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వేసవి దృష్ట్యా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వీసీలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహారావు, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుధాకర్ నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పఠనాశక్తి పెంపొందించేందుకే 'రూమ్ టు రీడ్'



నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించేందుకే రూమ్ టు రీడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలం చింతగూడ ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ ఇన్‌ఛార్జి పద్మశ్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లీష్ భాషలలో రకరకాల కథల పుస్తకాలను విద్యార్థులచే చదివించడం ద్వారా వారిలో భాష పట్ల అవగాహన, పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రియాంకతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల వేలం

నవతెలంగాణ-సిర్పూర్(టి)

గత వారం నుండి గ్రామ పంచాయతీకి సంబంధించిన బంజర్‌దొడ్డిలో ఉన్న పశువులకు వేలం పాట నిర్వహించినట్టు కార్యదర్శి ప్రవీన్ అన్నారు. బుధవారం మండలంలోని వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లి గ్రామంలోని రైతులకు సంబంధించిన పంట పొలాల్లో పశువులు ప్రవేశించి పంటకు నష్టం కలిగించాయని కొంతమంది రైతులు ఆరు పశువులను గ్రామ పంచాయతీ బంజర్‌దొడ్డిలో వేసినట్టు, వీటి గురించి మండలంలోని పలు గ్రామాల్లో సమాచారం అందించినప్పటికీ వాటికి సంబంధించిన ఏ యజమాని రాకపోవడంతో వేలం వేసినట్టు, ఆరు పశువులకు వేలం వేయగా రూ.25,230 వేలం పాటలో నగదు వచ్చినట్టు ఆయన తెలిపారు.

ప్రచారంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి



నవతెలంగాణ-నార్నూర్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలంలోని జామడ, తాడిహత్నూర్ గ్రామాలలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ముందుగా తాడిహత్నూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రచారంలో కేంద్ర, ప్రభుత్వ నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కేంద్రంలో మళ్లీ బీజేపీని గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో వంజారి సంఘం నాయకులు రాము పటేల్, రాంకిషన్, ఏకనాథ్, శివాజీ, గణపతి, మహదవ్ కేంద్రె ఉన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలోని ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పవిత్ర మాసమైన రంజాన్‌ను నెల రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను ప్రార్థించి ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారన్నారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ దీక్షలు మళ్ళీ నెల వంకతో పండుగను జరుపుకుంటారని తెలిపారు. గురువారం జరుపుకునే ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ముస్లీం సోదరులు, సోదరీమణులు ఆనందోత్సవలతో, భక్తి శ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆ అల్లా దీవెనలు ఎప్పుడూ తమపై ఉండాలని ఆకాక్షించారు.

భూ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్ భోజన్నకు వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గ్రామాలలో ఉన్న భూమి విరాసత్తు, మిస్సింగ్ సర్వే నెంబర్ల సమస్యలు పరిష్కరించాలని, ఏజన్సీ చట్టాలకు పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీ గ్రామాల్లో రెండంతస్తుల భవనాలు, అక్రమ కట్టడాలను తొలగించాలని, ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, ఏఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ కిషన్, మండల గౌరవాధ్యక్షులు ఆత్రం జంగు, మండల అధ్యక్షుడు సంద్ర భూమయ్య, ప్రధాన కార్యదర్శి కుర్సింగ తిరుపతి, ఉపాధ్యాక్షుడు ఆత్రం మహేశ్, ఆత్రం అచ్యుత్‌రావు, ఆత్రం మాన్కు, జుగున్నాక యశ్వంత్ పాల్గొన్నారు.



తేనెటీగల దాడిలో కార్మికులకు గాయాలు

నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇన్‌క్లైన్ గనిలో కార్మికులపై తేనటీగలు దాడి చేయడంతో ముగ్గురు కార్మికులకు గాయాలయ్యాయి. గని మేనేజర్ లక్ష్మీనాయణ వివరాల ప్రకారం.. గనిపై కార్మికులు మాస్టర్లు పడుతుండగా తేనెటీగల గుంపు ఒక్కసారిగా దాడి చేయడంతో ముగ్గురు కార్మికులను తేనెటీగలు తీవ్రంగా కుట్టాయి. దీంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు.

అనుమానాస్పదంగా మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-కడెం

మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన జ్యోత్స్న(27) ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎం.కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రజక వృత్తి చేసుకునే బొడ్డుపెల్లి లక్ష్మణ్ భార్య ఇంటో ఎవరు లేని సమయంలో దూలానికి చీరతో ఉరి వేసుకుంది. మతురాలి తల్లి సిబ్బిడి పద్మ ఫిర్యాదు మేరకు అనుమానస్ప ఆత్మహత్యగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న చైర్మన్

నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ నూర్ మజీద్‌లో బుధవారం మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీద్, యుగంధర్, గఫర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన

నవతెలంగాణ-ముధోల్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం సాయంత్రం ఆర్డీఓ కోమల్‌రెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా పాఠశాలలోని పలు గదులను పరిశీలించారు. తహశీల్దార్ విఠల్, ఆర్ఐ నారాయణలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎంపీడీఓ కె.సరోజ సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా సమీక్షించి పరిష్కరించాలని కోరారు. ఒక వేళ తాగునీటి కొరత ఏర్పడిన గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా వ్యవసాయ బావులను వినియోగించి, ఆ నీటిని పరీక్షించి తాగడానికి యోగ్యంగా ఉంటే సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీలో 150 మంది కూలీలకు పని కల్పించాలని, వారికి ఓఆర్ఎస్ పాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఎండ వేడి ఎక్కువ కాకముందే ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు పనిచేసి వెళ్లాలని సూచించారు. ప్రతి నర్సరీలో 100 శాతం మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం గ్రీన్ ఫ్రైడే నిర్వహించి మొక్కలకు నీరు పట్టించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ వెంకటరమణ, ఈసీ స్వామి, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తపాలాపూర్, సింగరాయపేట, రాంపూర్ గ్రామాల్లో బుధవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని దళారుల చేతుల్లో మోసపోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని రకాల సదుపాయాలు సమకూర్చాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందిస్తుందన్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, మండల నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, కమ్మల రవి, రమేష్ పాల్గొన్నారు.

మహంకాళి జాతర పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-రెబ్బెన



మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ కనక దుర్గాదేవి మహంకాళీ దేవస్థానంలో ఈ నెల 23 నుండి 25 వరకు జాతర నిర్వహించబడుతుందని ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ అన్నారు. బుధవారం జాతరకు సంబంధించిన గోడప్రతులను ఆలయ అర్చకులు దేవర వినోద్, ఆలయ అధ్యక్షుడు మోడెం తిరుపతిగౌడ్ గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవర వినోద్ మాట్లాడుతూ 23న శివపార్వతుల కళ్యాణం, 24న అమ్మవారికి మొక్కులు, బోనాలు, సమర్పించడం జరుగుతుందన్నారు. 24న సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ జాతర ఉత్సవాలను భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొట్ల సురేష్, రవి, బాలకృష్ణ, మహేందర్, రాజు, లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని మల్కేపల్లి గ్రామంలో కుడిమేత కౌసల్య రాంచందర్ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. బాధితుల వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి సమయంలో కుటుంబం అంతా కలిసి ఇంటి బయట నిద్రిస్తుండగా ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ కావడంతో ఇంటికి ఒక్కసారిగా మంటలు అంటుకొని వ్యాప్తి చెందాయి. దీంతో ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిజ్, క్వింటాళ్ల బియ్యం, రూ.20 వేల నగదు, ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు, సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. దీంతో తాము సర్వస్వం కోల్పోయామని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. తహసీల్దార్ సులోచన పంచనామా నిర్వహించారు. రెవెన్యూ విద్యుత్ శాఖ, పోలీస్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి తక్షణ సహాయం కింద 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, రూ.500 అందించారు.

ట్రాక్టర్, బైక్ ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

ట్రాక్టర్, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయని లక్షెట్టిపేట ఎస్ఐ పి చంద్రకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హెచ్‌పీ పెట్రోల్ పంపు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన జెల్లపల్లి ప్రణయ్‌రాజ్(27) మృతి చెందగా, ఎనగందుల సాయి కుమార్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. మృతుడు ప్రణయ్‌రాజ్ తన స్నేహితుడైన సాయికుమార్ ఇద్దరు పని నిమిత్తం బైక్‌పై లక్షెట్టిపేట వచ్చి తిరిగి తాళ్లపేట వెళ్తుండగా రాత్రి 8 గంటల సమయంలో కొత్తూరు వైపు నుంచి కరీంనగర్ చౌరస్తా వైపు వస్తున్న టీఎస్ 19టి 2630 నెంబర్ గల ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్‌లో మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే ప్రణయ్ రాజ్ చనిపోయాడని చెప్పారు. గాయపడ్డ సాయికుమార్ మంచిర్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నడు. మృతుని తల్లి అల్లూన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎంపీ అభ్యర్థి గెలుపుకు పాదయాత్ర

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదివాసీ బిడ్డ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు కోసం ఆ పార్టీ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు వెంకన్న పాదయాత్ర చేపట్టారు. బుధవారం బెల్లూరి అయ్యప్ప ఆలయం నుంచి చేపట్టిన పాదయాత్రను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్ ప్రారంభించారు. ఎంపీ సుగుణక్క గెలవాలని, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కామారెడ్డి తాడ్వాయి శబరిమాత ముడుపు కట్టుకొని బయలుదేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ అలీం, పట్టణ జనరల్ సెక్రెటరీ మహేందర్, గంగన్న, భగత్ సింగ్ వార్డు ప్రెసిడెంట్ రహీం, మైనార్టీ సీనియర్ నాయకులు అజీజ్, విఠల్ యాదవ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

